నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | మే 14, 2024 | www.navatelangana.com

ఓటర్ స్లిప్పులు లేక ఓటర్లకు ఇబ్బందులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట మండలంలోని నాగిరెడ్డిపేట్ గోపాల్పేట్ గ్రామాలతో పాటు పలు గ్రామాలలో ఓటర్ స్లిప్పులు అందక ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గత వారం రోజుల నుండి గ్రామపంచాయతీ సిబ్బంది ఓటర్ స్లిప్పులను పంపిణీ చేస్తున్నా.. కొందరి పేర్లు తెలవక, కొన్ని చిరునామా తెలవక వాటిని ఓటర్లకు పంచ లేకపోయారు. తద్వారా ఓటు హక్కు ఉన్న ఓటర్ స్లిప్పులు రాకపోవడంతో ఓటర్లు ఆందోళన పడ్డారు. తమ ఆధార్ కార్డును, పాన్ కార్డును ఎలక్షన్ ఐడెంటి కార్డును, తీసుకుని పోలింగ్ కేంద్రానికి చేరుకొని అక్కడ ఉన్న హెల్ప్ డెస్క్ ను సంప్రదించి తమ యొక్క ఓటర్ ఐడిని తీసుకొని ఓటు వేయాల్సి వచ్చింది. ఓటర్ స్లిప్పులు పంపిణీ చేసే సమ్మతిత శాఖతోపాటు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరిస్తే ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉండేది కాదని ఓటర్లు కోరుతున్నారు.

ఉద్యోగం ఇప్పిస్తామని 8 లక్షలకు టోకరా

మోసపోయానని ఆవేదనతో యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-లింగంపేట్



ఉద్యోగం ఇప్పిస్తానని 8 లక్షల రూపలు తీసుకొని మోసం చేశారని ఆవేదన వ్యక్తం ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి, స్థానికుల వివరాల ప్రకారం.. లింగంపేట్ మండల కేంద్రంలో చెందిన కుమ్మరి ప్రవీణ్ (28) 2019 సంవత్సరంలో చిట్యాలకు చెందిన ఆరిఫ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. మెదక్ మున్సిపల్ కార్యాలయంలో గ్రూప్ 4 స్థాయి జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని నిజామాబాద్‌కు చెందిన రామకష్టారెడ్డి అలియాస్ ఆర్కే రెడ్డి వద్దకు కమ్మరి ప్రవీణ్‌ను తీసుకెళ్లారు.

వివరాలు మెయిన్‌లో..

ఓటు మురిపెం



- ఓటువేసి నవ్వులు చిందించిన ఓటర్లు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా పోలింగ్
- పోలింగ్ కేంద్రాలకు దారికట్టిన యువత, వృద్ధులు
- 'అసెంబ్లీకి' మించిన పోలింగ్ శాతం
- జూన్ 4న లోక్‌సభ ఫలితాలు

నవతెలంగాణ-నిజామాబాద్ డెస్క్

లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. చెదురుమొదురు ఘటనలు మినహా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అధికారయంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. యువత నుంచి వృద్ధుల వరకు ఓటేసేందుకు ఆసక్తి చూపించారు. అధికార యంత్రాంగం ఓటర్లను ఆకట్టుకునేలా సెల్ఫీ పాయింట్‌లు, మహిళా పోలింగ్ కేంద్రాలు, వృద్ధులకు, వికలాంగులకు పలు చోట్ల ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రాల్లోని సెల్ఫీ పాయింట్‌లలో సెల్ఫీలు తీసుకునేందుకు యువత ఉత్సాహం చూపించారు. ఓటు వేసి చిరునవ్వులు చిందిస్తూ బయటకు వచ్చారు. గత అసెంబ్లీ పోలింగ్ కంటే ఈసారి పోలింగ్ శాతం పెరగడంతో అధికారులు ఖుషీ అయ్యారు. పోలింగ్ సరళి పూర్తి కాగా.. ఎన్నికల సామగ్రితో అధికారులు వెనుదిరిగారు. డిచ్‌పల్లిలోని సీఎంసీ కాలేజీలో ఈవీఎంలను భద్రపరిచారు. జూన్ 4వ తేదీన ఫలితాలు విడుదలవనున్నాయి.



కామారెడ్డిలోని సెల్ఫీ పాయింట్ వద్ద యువతుల సందడి

లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్, జహీరాబాద్ స్థానాలకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. అధికారులు ప్రతి రెండు గంటలకోసారి పోలింగ్ శాతం వెల్లడించారు. అయితే ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు సగటు పది శాతం ఓటింగ్ నమోదు కాగా.. 9 నుంచి 11 గంటల మధ్య సగటు 18-20 శాతం పెరిగి 30 శాతం చేరగా.. 11 నుంచి 1 గంట వరకు మరో 18-20 శాతం మేర పెరిగి 50 శాతం వరకు చేరుకుంది. మధ్యాహ్న తర్వాత ఓటింగ్ నెమ్మదించింది. 1-3, 3 గంటల నుంచి 5 గంటల వరకు 8 శాతం చొప్పున ఓటింగ్ శాతం పెరిగింది. మరో గంటపాటు ఓటు వేసేందుకు అవకాశం కల్పించడంతో చివరి నిమిషంలో పలువురు పరుగు పరుగున వచ్చి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.



ఓటు హక్కు వినియోగించుకున్న అభ్యర్థులు జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి, అరవింద్

సత్ఫలితాలిచ్చిన అధికారుల ప్రచారం

ఓటు హకుతో పాటు బాధ్యత అంటూ ఇరు జిల్లాల కలెక్టర్‌లు, అధికారులు పెద్దఎత్తున ప్రచారం చేపట్టడంతో ఓటింగ్ శాతం పెరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎక్కడైతే తక్కువగా పోలింగ్ శాతం నమోదు అయిందో ఆయా కేంద్రాల పరిధిలో ఓటర్లతో సమావేశాలు నిర్వహిస్తూ ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. అతిపెద్ద ప్రజాస్వామిక దేశంలో పాలకులను ఎన్నుకునే అవకాశం రాజ్యాంగం ఓటర్లకు ఇచ్చిందని బాధ్యతగా ఓటేసి ఎన్నుకోవాలని సూచించడంతో సత్ఫలితాన్ని ఇచ్చింది. మండు వేసవిలో సైతం ఓటు వేసేందుకు ఆసక్తి కనబరిచారు. వృద్ధులు, నడివయస్సుల వారు ఉదయం వేళనే వెళ్లి ఓటు వేయగా.. యువత, మహిళలు 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఓటేసేందుకు తరలివచ్చారు. కాగా పోలింగ్ కేంద్రాలను కలెక్టర్‌లు, అధికారులు పర్యటించి ఓటర్లతో మాట్లాడారు. ఏమైనా ఇబ్బందులు నెలకొన్నాయా అని ఆరా తీసి పకడ్బందీగా పోలింగ్ నిర్వహించాలని సిబ్బందిని సూచించారు.

అభ్యర్థుల భవితవ్యం నిక్షేపం

పోలింగ్ సరళి ప్రశాంతంగా ముగియడంతో అభ్యర్థులు సైతం ఊపిరిపీల్చుకున్నారు. అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షేపమైయ్యాయి. నిజామాబాద్ స్థానానికి ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ నుంచి జీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్, బీజేపీ నుంచి ధర్మపురి అరవింద్ బరిలో నిలవగా, జహీరాబాద్ స్థానానికి కాంగ్రెస్ నుంచి సురేశ్ షెట్కార్, బీజేపీ నుంచి బీబీపాటిల్, బీఆర్ఎస్ నుంచి గాలి అనిల్‌కుమార్ పోటీలో ఉన్న విషయం విధితమే. బూత్‌ల వారీగా, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పోలింగ్ సరళిపై నాయకులను ఆరా తీశారు. ఓటింగ్ శాతం పెరగడంతో తమ గెలుపోటములపై అంచనాకు వస్తున్నారు.

అందని స్లిప్పులు

కాగా ఇంటింటికీ ఓటర్ల స్లిప్పులు పంపిణీ చేయాల్సి ఉన్నా పలు చోట్ల స్లిప్పులు ఇంటికి చేరలేవు. అయితే పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసి అక్కడ స్లిప్పులు అందజేశారు. పలు చోట్ల ఆ స్లిప్పులు సైతం లేకపోవడంతో పేపర్ మీద ఓటర్ల సీరియల్ నెంబర్‌లు రాసి పంపించారు.

నిర్మానుష్యంగా మారిన రోడ్లు

పోలింగ్ రోజు సెలవు ప్రకటించడంతో వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. దీంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. పెద్దపెద్ద షోరూంలు, చిరు వ్యాపారులు, గంజ్ మార్కెట్ అన్ని మూసి ఉన్నాయి. కార్మికులకు సైతం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని కార్మికశాఖ మెమో జారీ చేసింది.

పోలీసుల బందోబస్తు



బందోబస్తును పరిశీలిస్తున్న సీపీ కల్మేశ్వర్

పోలింగ్ నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరఫున భారీ బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ కేంద్రాలకు 100, 200 మీటర్ల బౌండరీలు ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాల్లో ఎవరూ గూమిగూడకుండా పోలీసులతో బందోబస్తు చర్యలు చేపట్టడంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నిజామాబాద్‌లో సీపీ కల్మేశ్వర్, కామారెడ్డిలో ఎస్పీ సింధుశర్మ పోలింగ్ కేంద్రాలను, బందోబస్తును ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. సీసీ నిఘాలో నిరంతరం పర్యవేక్షించారు.





తల్లిదండ్రులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న కామారెడ్డి కలెక్టర్.. నిజామాబాద్‌లో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు..



ఓటు వేసేందుకు క్యూలో నిలబడ్డ మహిళలు



విధులు ముగించుకొని తిరుగు ప్రయాణం అవుతున్న సిబ్బంది

నిజామాబాద్ లోక్‌సభ పోలింగ్ శాతం

నియోజకవర్గం	ఓటర్లు	ఉదయం 9 గంటలు	11 గంటలు	మధ్యాహ్నం 1	3 గంటలు	5 గంటల వరకు (6 గంటల రిపోర్ట్ రావాల్సి ఉంది)	అసెంబ్లీ ఎన్నికల్లో శాతం(2023)
ఆర్మూర్	2,12,145	11.13	28.39	45.5	60.36	69.61	76.01
బోధన్	2,23,096	11.4	29.46	47.81	61.48	70.84	71.08
నిజామాబాద్ అర్బన్	3,04,317	10.35	2304	38.67	49.57	57.86	62.56
నిజామాబాద్ రూరల్	2,56,593	11.49	28.77	46.99	61.03	70.54	76.42
బాల్కొండ	2,26,792	11.02	30.53	49.04	61.87	71.31	79.74
కోరుట్ల	2,45,249	10.75	29.10	47.77	60.44	70.07	73.68
జగిత్యాల	2,36,675	10.42	30.10	45.94	58.93	68.55	74.87
మొత్తం	17,04,867	10.93	28.48	45.96	59.09	72.25	73.48

జహీరాబాద్ లోక్‌సభ పోలింగ్ శాతం

నియోజకవర్గం	ఓటర్లు	ఉదయం 9 గంటలు	11 గంటలు	మధ్యాహ్నం 1	3 గంటలు	5 గంటల వరకు మాత్రమే (6 గంటల రిపోర్ట్ రావాల్సి ఉంది)	అసెంబ్లీ ఎన్నికల్లో శాతం(2023)
జుక్కల్	2,02,887	12.58	33.62	53.62	65.84	72.91	81.61
బాన్సువాడ	1,96,826	15.71	35.05	53.59	65.80	73.99	81.26
ఎల్లారెడ్డి	2,23,027	14.17	34.23	54.20	67.25	74.74	83.16
కామారెడ్డి	2,55,007	12.49	29.79	47.46	60.27	67.79	74.86
నారాయణఖేడ్	2,37,241	12.71	31.67	51.55	64.02	70.83	75.34
ఆందోల్	2,50,860	11.48	30.48	49.14	64.94	73.69	76.12
జహీరాబాద్	2,75,562	11.84	29.51	47.42	61.05	70.54	79.84
మొత్తం	1,64,1410	12.99	32.05	50.99	64.16	72.07	78.88

చెదురుమొదురు ఘటనలు మినహా..

ప్రశాంతంగా పోలింగ్

నవతెలంగాణ-భిక్కనూర్

పోలింగ్‌లో భాగంగా మండలంలో పలు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. బస్వాపూర్ గ్రామంలో ఒక పార్టీ నాయకులు పోలింగ్ కేంద్రం సమీపంలో టెంట్ వేసుకొని కూర్చోగా ఇతర పార్టీలకు చెందిన నాయకులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇరు గ్రూపుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసులు కలుగ చేసుకొని టెంట్‌ను తొలగించడంతో వివాదం సద్దుమడిగింది. అలాగే భిక్కనూరు పట్టణంలో పోలింగ్ విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి నాణ్యమైన భోజనం పెట్టకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం సమయంలో ఓటర్లు ఓటు వేయడానికి బారులు తీరగా మధ్యాహ్నం సమయంలో మందకోడిగా సాగిన ఓటింగ్ సమయం ముగుస్తున్న సమయంలో ఒక్కసారిగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తానికి భిక్కనూరు మండలంలో అక్కడక్కడ చిన్నచిన్న ఘటన మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

ఓటు వేసి, ఇంటికొచ్చి వ్యక్తి మృతి

నవతెలంగాణ-రామారెడ్డి



ఓటు వేయడానికి వెళ్లి, ఇంటికి వచ్చి వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రెడ్డి పేట గ్రామానికి చెందిన మొల్ల షఫీ (48) ఓటు వేయడానికి లైన్లో 30 నిమిషాలు నిలబడి ఓటు వేసి ఇంటికి చేరుకోగానే, గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మతి చెందాడు. మతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

తెగిన ఓటరు కుడి చేయి వేలు

పోలింగ్ బూత్‌లో తోపులాట

నవతెలంగాణ-నవీపేట్



నవీపేట్ మండలంలోని అబ్బాపూర్ (బి) తాండ పోలింగ్ కేంద్రం వద్ద తోపులాటలో ఓటరు బెండ చిన్న రాజన్న కుడి చేయి వేలు తెగింది. ఉదయం 10 గంటల ప్రాంతంలో అబ్బ పూర్ (బి) తాండలోని 171 పోలింగ్ కేంద్రం వద్ద ఒక్కసారి ఓటర్లు రావడంతో పోలీసులు గేటు వేయడంతో లైన్ లో నిలబడి ఉన్న చిన్న రాజన్న వేలు గేట్లో ఇరుక్కోవడంతో రక్తస్రావం జరిగింది. మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స కోసం తీసుకెళ్లగా కుడి చేతి వేలును తొలగించారు. పోలీసుల నిర్లక్ష్యంతోనే తోపులాట చోటుచేసుకొని ఓటరు ప్రమాదానికి కారకులయ్యారని బాధితుడి కుటుంబ సభ్యులు ఆరోపించారు.

అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు అవమానం

- విధులకు వెళ్తుంటే.. ఇక్కడే పని అంటూ ఓ పోలీస్ అధికారి దురుసు ప్రవర్తన
- విధులు బహిష్కరణ.. క్షమాపణ చెప్పిన అధికారి

నవతెలంగాణ-కామారెడ్డి

మహిళలు అన్నిట్లో సగభాగం అంటూనే వారిని ప్రతిచోట అవమానిస్తున్నారు. ఈమధ్య డి ఎం హెచ్ ఓ కార్యాలయంలో అధికారులు లైంగిక వేధింపులు చేస్తున్నారని వార్తలు రాగా, సోమవారం ఎన్నికల విధులు నిర్వహించేందుకు వెళ్లిన అంగన్వాడీ టీచర్లను, ఆయాలను సైతం కానిస్టేబుల్ మీకు ఇక్కడ ఏం పని అంటూ అవమాన పరిచినట్లు సమాచారం. అంగన్వాడీ టీచర్లను ఆయాలను ఓ పోలీస్ అధికారి ఉదయం అవమానించి, సాయంత్రం అధికారులు వచ్చి నిలదీయడంతో అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు క్షమాపణ చెప్పినట్లు సమాచారం. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ లో గల పోలింగ్ బూత్ నెంబర్లు 193, 194 ,195 ,196 లో విధులను నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లు, అయాలపై పోలీసు అధికారి సుబ్రహ్మణ్యం విచక్షణ రహితంగా మాట్లాడంతో అంగన్వాడి టీచర్లు ఆయాలు తమ విధులను బహిష్కరించారు. అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఎన్నికల విధులపై పోలింగ్ బూత్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా అక్కడే ఉన్న పోలీస్ అధికారి సుబ్రహ్మణ్యం అంగన్వాడీలకు ఇక్కడ ఏం పని అంటూ, నీకు ఇక్కడ డ్యూటీలో ఎవరు వేశారని దురుసుగా ప్రవర్తించాడు. అంగన్వాడి టీచర్లు తాము ఎన్నికల డ్యూటీలోనే ఉన్నామని తమ వద్ద ఐడెంటి కార్డు ఉందని వికలాంగుల సర్వే నిర్వహించామని నచ్చచెప్పేందుకు ప్రయత్నించిన అతను వినకుండా బయటకు పంపించాడని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ విధులను బహిష్కరించారు. అంగన్వాడి టీచర్లు, ఆయాలు బయటకు వచ్చి వరు నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీలు తమ సిడిపిఓ కు సమాచార అందించారు. సిడిపిఓకు రాగా ఆ పోలీస్ అధికారి ఒక సమాధానం, మరో అధికారి వస్తే మరో రకంగా సమాధానం చెబుతు ఉండడంతో సాయంత్రం అధికారులు అందరూ వచ్చి అంగన్వాడీలకు నచ్చ చెప్పినట్లు సమాచారం.

అవస్థలు పడ్డ వృద్ధులు

నవతెలంగాణ-నిజాంసాగర్



ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం ఎలక్షన్ కమిషన్ వద్దులకు, నడిచే ఓపిక లేక ఉన్నవారికి ఇంటి నుండే ఓటు వేసే సౌకర్యం కల్పించింది. కానీ ఆ ఇంటి నుండి ఓటు హక్కును వినియోగించుకునే వద్దులను వికలాంగులను అధికారులు గుర్తించి వారి ఓటు కోసం భారత ఎన్నికల సంఘం నుంచి ఫారం-12 డి నింపి వారికి ఇంటి నుండి ఓటు వేసే సౌకర్యం కల్పించాలి కానీ గ్రామాల్లో అధికారులు ఎలాంటి అవగాహన సదస్సులు కల్పించకపోవడంతో వద్ధులు ఓటేసేందుకు వచ్చేందుకు ఇబ్బందులు పడ్డారు. అవగాహన సదస్సులు కేవలం జిల్లా మండల కేంద్రానికే పరిమితమైనట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. గ్రామాలలో మాత్రం ఎలాంటి అవగాహన సదస్సులు చేయకపోవడంతో ఇంటి నుంచి ఓటు వేసే సౌకర్యం పలువురు వృద్ధులు, వికలాంగులు పొందలేకపోయారు. నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామంలో ఒక వద్ధురాలని సైకిల్ పై ముగ్గురు తీసుకెళ్తూ కనిపించారు. వారికి ఇంటి నుండి ఓటు వేసుకోవచ్చు కదా అని అడిగితే మాకు ఎలాంటి సమాచారం లేదని చెప్పడం గమనార్హం. ఆవేమీ మాకు తెలవకనే సైకిల్‌పై తీసుకువస్తున్నామని వారు సమాధానం చెప్పారు.

ఎస్సై తీరుపట్ల గ్రామస్తుల ఆందోళన

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండలం లోని ముత్యం పేట గ్రామం లో ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రం దూరం గా రోడ్డు పై ఉన్న గ్రామస్థులు, వివిధ పార్టీ లకు చెందిన కార్యకర్తలపై ఎస్సై గణేష్ సోమవారం దాడి చేశారు. ఎస్సై తీరును నిరసిస్తూ గ్రామస్థులు ఏకమై నిలదీసి, ఆందోళన చేశారు. అప్పటి వరకు గ్రామంలో ప్రశాంతంగా జరుగుతున్న ఎన్నికలు ఎస్ఐ వచ్చి దాడి చేయడంతో గందరగోళం నెలకొన్నది. దాంతో ఆగ్రహించిన గ్రామస్థులు ఎస్సై గణేష్ తీర్ పై సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రెండుగ్రూపుల మధ్య ఘర్షణ

పలువురికి గాయాలు.. కేసు నమోదు

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని శెట్టిపల్లి చౌరస్తా సమీపంలో ఓ డెయిరీ వద్ద ఆదివారం రాత్రి 12 గంటల ప్రాంతంలో బిజెపి కాంగ్రెస్ గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకోగా.. పలువురిపై కేసు నమోదు చేసినట్టు లింగంపేట్ ఎస్ఐ చైతన్యకుమార్ రెడ్డి తెలిపారు. పోలీసుల వివరాలు ఇలా ఉన్నాయి. బిజెపికి చెందిన రామకష్ణ గుప్తా మరో ఇద్దరు కారులో లింగంపేట్ మండలం పర్మళ్ల గ్రామానికి రాత్రి 11 గంటలకు ప్రాంతంలో వెళ్తున్నారు. కాగా డబ్బులు పంచేందుకు వస్తున్నట్టు అనుమానిస్తూ గ్రామ శివారులో కాంగ్రెస్ కార్యకర్తలు వారిని అడ్డుకోడానికి ప్రయత్నించగా వారు తిరిగి లింగంపేట వైపు వచ్చారు. దీంతో లింగంపేటకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు శెట్టిపల్లి చౌరస్తా సమీపంలో వారి కారును అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. ఘర్షణలో గాయాలైన బిజెపి నాయకుడు రామకష్ణ గుప్తా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ వారిద్దరిని చికిత్స

మాధవ నగర్ పోలింగ్ బూత్‌ను పరిశీలించిన జగన్

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

మాధవ్ నగర్ పోలింగ్ బూత్‌లో ఎన్నికల సరళిని జెడ్పిటిసి సభ్యులు బాజిరెడ్డి జగన్ పరిశీలించారు. ఓటర్ల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో జగన్ మాట్లాడుతూ ఏ స్థాయిలో ఓట్లు వేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అలాగే బాజిరెడ్డి గోవర్దన్ గెలుపు కోసం కష్టపడ్డ కార్యకర్తలను అభినందించారు. ఆయన వెంట డివిజన్ అధ్యక్షులు నాగళ్ళ శ్రీకాంత్ చౌదరి, బీసీ విభాగం అధ్యక్షులు మల్లెపూల నరసింహ చారి, సీనియర్ నాయకులు రమేష్ కులకర్ణి, వినోద్ కుమార్, భీమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించేందుకు వచ్చిన జగన్

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎలీస్ వాజ్ ఆర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకురాలు ఎలీస్ వాజ్ ఆర్ సోమవారం సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో ఎన్ని పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి, ఓటింగ్ జరుగుతున్న తీరు, పోలింగ్ జరిగిన పర్సంటేజ్ ని పోలింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బూత్ లెవెల్ అధికారులతో ముచ్చటించారు. ఓటర్లకు ఏ విధంగా సహకారం అందిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.


అధికారులతో మాట్లాడుతున్న ఎలీస్ వాజ్ ఆర్


నవీపేట్ : ఓటు వేసిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి


నిజామాబాద్‌సిటీ: ఓట్ వేసిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ దంపతులు,


నిజామాబాద్‌రూరల్ :ఓటువేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి దంపతులు,



కమ్మర్‌పల్లి :ఓటు వేసిన అన్నపూర్ణమ్మ కుటుంబ సభ్యులు

ఓటు వేసిన యువత, ప్రముఖులు


జక్రాన్‌పల్లి : మొదటి సారి ఓటు వేసిన యువతి



ఓటు వేసిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు


ఓటు వేసిన సీపీ కల్మేశ్వర్


కమ్మర్‌పల్లి :ఓటు వేసిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి


బాల్కొండ: ఓటు వేసిన బిఎల్ఎఫ్ ఎంపీ అభ్యర్థి అశోక్


కమ్మర్‌పల్లి : ఓటు వేసిన మానాల మోహన్‌రెడ్డి


ఓటు వేసిన యెండల లక్ష్మీనారాయణ


ఆర్మూర్: గోవింద్‌పేట్‌లో ఓటు వేసిన 102 సంవత్సరాల వృద్ధురాలు


సిరికొండ :ఓటు వేసిన ఉర్దు అకాడమి చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్


ఆర్మూర్ :మొదటిసారి ఓటును వినియోగించుకున్న యువతి


ఓటు వేయదానికి వెళ్తున్న వృద్ధురాలు


ఓటువేసేందుకు వచ్చిన వృద్ధుడు



ఓటువేసిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్



ఓటువేసిన మేయర్


ఓటు వేసిన ఆర్మూర్ చైర్‌పర్సన్ దంపతులు


నిజామాబాద్‌సిటీ :ఓటు వేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు కుటుంబ సభ్యులు


ఓటు వేసిన దివ్యాంగురాలు


నిజామాబాద్‌సిటీ :వెబ్‌కాస్టింగ్‌లో ఎన్నికల సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు


ముప్కాల్‌లో ఓటు వేయదానికి క్యూలో నిలబడిని ఓటర్లు


బాల్కొండ :ఓటు వేసిన మాజీ ప్రభుత్వ విప్ అనిల్


కమ్మర్‌పల్లి : ఓటువేసిన సురేష్‌రెడ్డి


ఓటు వేయదానికి క్యూలో నిలబడిని ఓటర్లు

మద్నూర్ 28వ బూత్‌లో ఉదయం 7 గంటలకే భారీ క్యూ

నవతెలంగాణ-మద్నూర్



సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల కోసం జరిగిన పోలింగ్‌లో ఉదయం 7 కంటే ముందుగానే మద్నూర్ మండల కేంద్రంలోని 28 బూతు వద్ద భారీ సంఖ్యలో ఓటర్లు క్యూ కట్టారు. పురుషులు, మహిళలు ఈ బూత్ వద్ద ఉదయం ఏడు గంటలకే ఓట్లు వేయటానికి వచ్చారు. దీంతో అధికారులు అవ్వాక్కయ్యారు.

వృద్ధురాలిని వీల్‌చైర్‌లో పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లిన పోలీస్

నవతెలంగాణ-బోధన్



పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బోధన్ పట్టణంలో పోలింగ్ కేంద్రంలో వృద్ధురాలు పోలింగ్ కేంద్రానికి వెళ్లడానికి అవస్థలు పడుతుండడంతో ఆమె పరిస్థితిని గ్రహించిన కేంద్ర బలగానికి చెందిన పోలీసు వీల్ చైర్‌ను తెప్పించి ఆమెను పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లారు. దాంతో వృద్ధురాలు తనకు సహకరించిన పోలీసుకు కృతజ్ఞతలు తెలిపారు.





కామారెడ్డి : ఓటు హక్కు వినియోగించుకున్న ఎస్పీ సింధుశర్మ.. మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ



పిట్లం : ఓటు హక్కు వినియోగించుకున్న జుక్కల్ ఎమ్మెల్యే



దోమకొండ : ముత్యంపేటలో ఓటు వేసిన యువతి



కామారెడ్డి : ఓటు హక్కు వినియోగించుకున్న కామారెడ్డి ఎమ్మెల్యే..



నాగిరెడ్డిపేట్ : జెడ్పీటీసీ కుటుంబం..



కామారెడ్డి : ఓటు వేసేందుకు క్యూలో ముస్లిం మహిళలు

బారులు తీరారు

ఉదయం నుంచే ఓటు వేసేందుకు క్యూ.. ప్రశాంతంగా పార్లమెంట్ పోలింగ్

పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని సోమవారం ఓటు వేసేందుకుగానూ ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. వృద్ధులు, వికలాంగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వీల్‌చైర్లలో అక్కడున్న స్థానిక సిబ్బంది వారిని పోలింగ్ కేంద్రానికి తీసుకొచ్చారు. పలువురు యువత మొదటిసారి తమ ఓటు హక్కును వినియోగించుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ-విలేకరుల బృందం



భిక్నూర్ : ఓటు హక్కు వినియోగించుకున్న కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే



భిక్నూర్ : ఓటు హక్కు వినియోగించుకున్న సిద్ధిరామేశ్వర గ్రామ యువకులు



కామారెడ్డి : ఓటు వేసేందుకు క్యూలో ట్రాన్స్‌జెండర్లు



కామారెడ్డి : ఓటు హక్కు వినియోగించుకుంటున్న కామారెడ్డి అదనపు కలెక్టర్




కామారెడ్డి : ఓటు హక్కు వినియోగించుకున్న దంపతులు



లింగంపేట్ : నల్లమడుగులో ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే



నాగిరెడ్డిపేట్ : ఓటు వేసేందుకు పురుషుల క్యూ..



బిచ్కుంద : ఓటు హక్కు వినియోగించుకున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి..



బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార..



కూతురితో ఓటు వేసేందుకు వచ్చిన వ్యక్తి



కామారెడ్డి : ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు..



ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధుడు..



ఎడపల్లి : ఓటు వేసేందుకు వెళ్తున్న వికలాంగుడు



కామారెడ్డి : బీబీపేట్‌లో..



రెంజల్ : నీలా గ్రామంలో ఓటు వేసేందుకు వచ్చిన మహిళలు





ఎడపల్లి/రెంజల్ : వీల్‌చైర్‌లో ఓటు వేసేందుకు వెళ్తున్న పలువురు

సీబీఎస్ఈలో ఎస్ఎస్ఆర్‌కు ఉత్తమ ర్యాంకులు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

ఎస్ఎస్ఆర్ మాధవ నగర్ లో సీబీఎస్ఈ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల చైర్మన్ మారయ్య గౌడ్, సిఇఓ హేమలత గౌడ్, ప్రిన్సిపల్ మెరుగు భాస్కర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారని తెలిపారు. ఉడుత సాత్విక్ 454, పలుగుళ్ల శరణ్య రెడ్డి 446, కలగడ్డ గానశ్రీ 438, ఎస్ జగప్రీత్ సింగ్ 431, గుత్తికొండ యశ్రుత సాయి 429, గుడ్డోళ్ల లతిక 428, జంగం కుశల్ 421, ముక్క శ్రీమయి 418, నేరేళ్ల చేతన్ 411, ఆకుల శ్రీనిధి 410, సురుకుంట శ్రీతన్ రెడ్డి 409, లట్టిపల్లి విష్ణు ప్రియా రెడ్డి 405, గదే సారక్ష 404, మల్లిరెడ్డి అస్మిత 400 మార్కులు 500 గాను 400కు పైగా సంపాదించిన విద్యార్థులు 14 మంది ఉన్నారని అన్నారు. మిగతావారు ప్రథమ స్థానంలోను, 100 శాతం విద్యార్థుఉ ఉత్తీర్ణులయ్యారని వివరించారు. ఇంతటి మార్కులు సాధించేలా బోధించిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

ఎండను సైతం లెక్కచేయని ఓటర్లు

నవతెలంగాణ-మోపాల్

భానుడు నిప్పులు చెరుగుతున్న సరే ఓటర్లు లెక్క చేయలేదు. పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. మండలంలో మధ్యాహ్నం ఒంటి గంటకే 45 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. పట్టణ ప్రాంతంలో కన్నా గ్రామీణ ప్రాంతాల్లోనే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. మండుటెండలోనూ ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు రావడం అందులోనూ ఉక్కపోతతోనే క్యూ లైన్లో నిలబడడం గమనార్హం. తీవ్రమైన ఎండలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల్లో టెంట్లు వేసినప్పటికీ ఓటర్ల ఎండకు తాళలేక పోయారు. అయితే పోలింగ్ కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం కల్పించడంతో ఓటర్లు ఉపశమనం పొందారు. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం పోలింగ్ కేంద్రాలు ఓటర్లలో కిక్కిరిసి పోయా యి. నిజానికి ఓటు చైతన్యం మాత్రం గ్రామీణ ప్రాంతాల్లోనే వికసించింది. ఓటింగ్ సరళని పరిశీలిస్తే అత్యధిక ఓటింగ్ శాతం గ్రామాలలో జరుగుతుంది. అత్యల్పంగా పట్టణంలో జరుగుతుంది. నిజామాబాద్ ఎంపీ స్థానంలో ముఖ్యంగా కాంగ్రెస్ అభ్యర్థి టీ జీవన్ రెడ్డికి, బిజెపి అభ్యర్థి అరవింద్‌కి మధ్యనే పోటీ ఉంది. మారుమూల గ్రామం అయిన మంచిప్ప గ్రామంలో సాయంత్రం ఐదు గంటల వరకు 78శాతం ప్రజలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. జరిగింది.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆధ్వర్యంలో ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ ఫోర్స్, అధికారులకు 1500 మజ్జిగ ప్యాకెట్లను అందజేయడం జరిగిందనీ అధ్యక్షులు జెంటిల్ కిడ్స్ ప్రకాష్ సోమవారం తెలిపారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ గుజరాతి నివేదన్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో తమ విధులు నిర్వహించడానికి విచ్చేసిన అధికారులకు వారి దాహార్తిని తీర్చేందుకు మజ్జిగా ప్యాకెట్లను పంపిణీ చేయడం చాలా సంతోషం అని కొనియాడారు. కార్యక్రమంలో చేపూర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లు

నవతెలంగాణ-బాల్కొండ

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బాల్కొండ మండల పరిధిలోని గ్రామాలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఉదయం నుండి పోలింగ్ కేంద్రాలవద్ద బారులు తీరారు. ఎన్నికల నేపథ్యంలో ఇంటింటికి పంపిణీ చేసిన ఓటర్ స్లిప్పులు అందని వారికి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు స్లిప్పులను అధికారులు అందజేశారు. ఎండను సైతం లెక్కచేయకుండా మహిళలు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించడానికి పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మండల పరిధిలోని గ్రామాలలో ఉదయం నుండి బాల్కొండ ఎస్సై కే. గోపి పర్యటించారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో



మాట్లాడుతున్న ఎంపీడీవో

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో సంతోష్ కుమార్ సందర్శించారు. ఓటర్లతో మాట్లాడుతూ దేశ భవిష్యత్తును మార్చే సామర్థ్యం ఓటుతోనే సాధ్యమని ఓటు హక్కును వినియోగించు కోవాలని సూచించారు. సోమవారం మండలంలోని జాగిర్యాల్, బెజ్జోరా, పల్లికొండ, బడా భీంగల్, కుప్కాల్ పాఠశాలలో జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో సంతోష్ కుమార్ పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ అర్చన, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



పోలింగ్‌కేంద్రం వద్ద బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని వెల్మల్ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలపై ఎస్సై నరేష్ దురుసుగా ప్రవర్తించాడని ఆరోపిస్తూ ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో జీవన్ రెడ్డి వెల్మల్‌కి వచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన వెంట ఒక్కసారిగా కార్యకర్తలు రావడంతో విధులు నిర్వహిస్తున్న పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి కార్యకర్తలను తోసేశారు. దీంతో ఆగ్రహించిన జీవన్‌రెడ్డి కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు వత్తాసు పలుకుతున్న పోలీసులు నశించాలి అంటూ కొద్దీసేపు ధర్నా నిర్వహించారు. పోలీసులు ఏకపక్ష ధోరణిని అవలంభిస్తు కాంగ్రెస్, బీజేపీ నాయకులను లోపలికి పంపిస్తూ ఇలా తమను అడ్డుకుంటు దౌర్జన్యానికి పాల్పడటం చాలా బాధాకరమన్నారు. అనంతరం పోలింగ్ బూత్ లోకి వెళ్లి పోలింగ్ సరళిని, పోలింగ్ శాతాన్ని అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

సీబీఎస్ఈ పది ఫలితాల్లో మెరిసిన ఎన్‌జిఎస్ విద్యార్థులు



అక్షయ్



మణికంఠ



రేషిక్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సిబిఎస్‌సి పదవ తరగతి ఫలితాల్లో నగరంలోని నవ్య భారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపించారు. రిషిక్ రెడ్డి 453, మణికంఠ రెడ్డి 443, అక్షయ్ రామ్‌రెడ్డి 441, వెన్నెల 440, శరణ్య రెడ్డి 438, కీర్తి 437, బాలాజీ 434, హజీరా మావిన్ 433, రెహన్ రెడ్డి 432, వర్ధన్ రెడ్డి 431, అను రెడ్డి 427, ఫరెహ 420 పాఠశాలలో అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్, ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు 420 కి పైగా 453/500 వరకు మార్కులు 12 మంది విద్యార్థులతో పాటు 100శాతం ఉత్తీర్ణత సాధించామని సంతోషం వ్యక్తం చేశారు. వీరి విజయానికి వెనుక ప్రత్యేక పాఠ్య ప్రణాళిక రూపొందించి, ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించిన ప్రిన్సిపల్ శ్రీదేవికి, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలుపుతూ పాఠశాలకు సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



శరణ్య



వెన్నెల

ప్రజాస్వామ్యంలో ఓటు విలువైనది

- ఓటేసిన ప్రముఖులు
- ఓటింగ్ సమయానికి ముందే తరలివచ్చిన ఓటర్లు

నవతెలంగాణ-విలేకరుల బృందం

కమ్మర్‌పల్లి : ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనదని, జిల్లా, బాల్కొండ నియోజకవర్గ ప్రజలంతా తప్పకుండా ఓటు వేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం వేల్పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో ఆయన తన భార్య నీరాజా రెడ్డి, సోదరుడు అజయ్ రెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ అభిప్రాయాలు తెలియజేసేందుకు ఇదే సరైన వేదిక అన్నారు. ప్రజలు ఓటు వేయకపోతే ప్రజల ఆకాంక్షలు, బాధలు పాలకులకు తెలియవన్నారు. తమ పార్టీ నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ మంచి మెజారిటీతో గెలుస్తారని సంపూర్ణ విశ్వాసం తనకు ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో నిలదీసి అడగడానికి తెలంగాణలో బిఆర్ఎస్ ఉండాలే, బిఆర్ఎస్ నేగ్గాలే అనే ప్రజల అభిప్రాయం తన ప్రచార పర్వంలో కనిపించిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే ప్రశ్నించే గొంతుక కావాలనే అభిప్రాయంలో ప్రజలు ఉన్నట్లు తనకు అనిపిస్తుంది అన్నారు.ఆయన వెంట మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశమని బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ పక్ష నేత కేఆర్ సురేష్ రెడ్డి అన్నారు. మండలంలోని చౌట్‌ల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత బాలికల పాఠశాలలో 134వ పోలింగ్ కేంద్రంలో ఓటర్లతో కలిసి వరుసలో నిలబడి ఆయన తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించు కుంటున్నారని, తద్వారా ప్రజాస్వామ్యం బలపడుతుందని ధైర్యం, విశ్వాసం కలుగుతుందన్నారు. అంతకుముందు ఇదే పోలింగ్ కేంద్రంలో సురేష్ రెడ్డి సతీమణి పద్మజా రెడ్డి తన ఓటు హక్కు వినియోగించు కున్నారు.ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్ గౌడ్, నాయకులు గోపిడి లింగారెడ్డి, అల్లకొండ రాజన్న, తదితరులు ఉన్నారు.

ఓటు హక్కు అనేది బ్రహ్మాస్త్రంలాంటిదని, మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం ఓటు హక్కుకు మాత్రమే ఉంటుందని ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణమ్మ అన్నారు. మండలంలోని చౌట్‌పల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల 134వ పోలింగ్ బూత్‌లో కుటుంబసభ్యులతో కలిసి ఏలేటి అన్నపూర్ణమ్మ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి తమ ఓటు హక్కు వినియోగించు కున్నారు. గ్రామస్తులతో కలిసి పోలింగ్ కేంద్రం వద్ద వరుసలో నిలబడి తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం ఓటు హక్కుకు ఉంటుందని, ప్రతీ ఒక్కరు తమ ఓటును తప్పకుండా వినయోగించుకోవాలని సూచించారు.

రాజ్యాంగం ద్వారా ప్రశ్నించే హక్కును ఓటు మనకు కల్పించిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. బాల్కొండ నియోజకవర్గంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన 149వ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

బాల్కొండ :పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం బాల్కొండ మండల పరిధిలోని కిసాన్ నగర్ గ్రామంలో మాజీ ప్రభుత్వ విప్, తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి చైర్మన్ ఈరవత్రి అనిల్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నిజామాబాద్ పార్లమెంట్ బహుజన లెఫ్ట్ పార్టీ ఎంపీ అభ్యర్థి అబ్బగోని అశోక్ గౌడ్ సొంత గ్రామం బాల్కొండ మండల పరిధిలోని చిట్టాపూర్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సిరికొండ:సిరికొండలో కాంగ్రెస్ సీనియర్ నేత ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సిరికొండ మండలం చీమన్ పల్లి గ్రామానికి చెందిన పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మాలవత్ విఠల్ నాయక్ స్వగ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత సంవత్సరం ఎమ్మెల్యేగా నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేశారు.

ఆర్మూర్ :పార్లమెంట్ ఎన్నికల్లో కీలక ఘట్టమైన ఓట్ల పండగకు ఉదయం నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. నియోజకవర్గంలోని 217 కేంద్రాలు ఏర్పాటు చేశారు. పట్టణంతో పలు పోలింగ్ కేంద్రాలతోపాటు మండలంలో యువకులు, వృద్ధులు, మహిళలు ఉత్సాహంగా ఓటు వేసేందుకు వచ్చారు. సెల్ ఫోన్లు పోలింగ్ కేంద్రాల్లోకి తీసుకెళ్లకుండా పోలింగ్ సిబ్బంది తగు జాగ్రత్తలు వహించారు. మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని అంకాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించు కున్నారు. మామిడిపల్లికి చెందిన చౌల గంగామణి అనే 80 సంవత్సరాల వృద్ధురాలు ఓటు హక్కును వినియోగించుకోగా, పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన దాచేపల్లి అనన్య అనే విద్యార్థిని మొట్టమొదటి సారిగా ఓటు హక్కును వినియోగించుకుంది. రెవెన్యూ డివిజనల్ అధికారి రాజా గౌడ్ ,మున్సిపల్ కమిషనర్ రాజు తదితరులు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.



ప్రజల అవస్థలు...

వేసవి సెలవుల దృశ్య పలువురు విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో ఇతర చోట్ల దర్శనీయ స్థలాలకు వెళ్లి సోమవారం ఉదయం తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాగా జిల్లా కేంద్రంతో పాటు పట్టణ టీఎస్ ఆర్‌టిసి బస్టాండ్‌వద్ద ప్రజలు ఇబ్బందులు పడ్డారు. బస్సులు ఎన్నికల కొరకు ఉపయోగించడంతో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు స్వస్థలాలకు వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

నిజామాబాద్‌సిటీ:నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో అన్ని పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటలకే ప్రారంభమైంది. ఓటింగ్ సమయానికి ముందే ఓటర్లు తరలివచ్చి, క్యూ లైన్‌లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంతేకాకుండా నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో పలువురు ప్రముఖులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఐటీఐ లోని 206 పోలింగ్ కేంద్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా కేంద్రంలోని భల్ భవన్ లోని 35 వ పోలింగ్ బూత్ లో కమిషనర్ ఆఫ్ పోలీస్ కల్మేశ్వర్, ప్రగతి నగర్ లోని కాకతీయ క్యాంపస్ లో బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ఆయన సతీమణి ప్రియాంక, మిర్చి కాంపౌండ్ లోని 43 వ పోలింగ్ బూత్ లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆయన సతీమణి మణిమాల, శ్రీనగర్ కాలనీలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ లోని 53వ పోలింగ్ బూత్‌లో మాజీ ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ సైతం ఉదయం వేళలోనే పోలింగ్ బూత్ కు వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు నిజామాబాద్ నగరంలోని నాందేవ్‌వాడలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించు కున్నారు. విద్యుత్ శాఖ టీఎస్ ఎన్పీడీసీఎల్ ఎస్ఇ ఆర్ రవీందర్ కుటుంబ సమేతంగా గూపన్‌పల్లి పరిధిలోని మండల పరిషత్ పాఠశాలలో తమ ఓటు హక్కును సతీ సమేతంగా వినియోగించు కున్నారు.

నిజామాబాద్‌రూరల్:రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి గూపన్‌పల్లిలో కుటుంబ సమేతంగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ బూత్‌ను పరిశీలించి ఎన్నికల సరళిని పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ జీవన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్న కార్యకర్తలను అభినందించారు జీవన్ రెడ్డి గెలుపుపై ఆశాభావం వ్యక్తం చేశారు.

ఆర్మూర్ :పట్టణంలోని పలు వార్డులలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు కౌన్సిలర్లు పార్లమెంట్ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించు కున్నారు. స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు చిల్కా కిష్టయ్య తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని గోవింద్ పెట్ గ్రామంలో 102 సంవత్సరాల వృద్ధురాలు మారెమ్మ ఓటు హక్కును వినియోగించుకుంది.

జక్రాన్‌పల్లి : మండల కేంద్రానికి చెందిన ఓ అమ్మాయి తొలిసారిగా తన ఓటు హక్కును వినియోగించుకుని సంతోషం వ్యక్తం చేసింది. సందర్భంగా చెంగల పవిత్ర అనె అమ్మాయి మాట్లాడుతూ నా ఓటు హక్కును వినియోగించుకున్నాను, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకో వలసిన అవసరం ఉందన్నారు.

నవీపేట్:దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని సిరన్‌పల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి చేసి 60లక్షల కోట్ల అప్పు చేసిందని, కానీ బిజెపి ప్రభుత్వం కేవలం 10 సంవత్సరాలలోనే అంతకుమించి అప్పు చేయడమే కాక ప్రజలపై జీఎస్టి భారం మోపిందని అన్నారు. కాబట్టి దేశంలో 70శాతం ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికలు ప్రశాంతం

- ఎండలోనూ బారులు తీరిన ఓటర్లు
- మొరాయించిన ఈవీయంలు

సోమవారం జరిగిన 2024 పార్లమెంట్ ఎన్నికలు నిజామాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. మహిళలు, యువకులు, వృద్ధులు, వికలాంగులు పెద్దఎత్తున ఓటేందుకు తరలివచ్చారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ-విలేకరుల బృందం

డిచ్‌పల్లి:పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 6 గంటల వరకు కొనసాగింది. మండలంలోని ఘన్పూర్, ధర్మారం, ముల్లంగి గ్రామాల్లో పోలింగ్ ప్రారంభం కాగానే ఈవీయంలు మొరాయించ టంతో అరగంట పాటు పోలింగ్ నిలిచిపోయింది. అనంతరం టెక్నీషియన్స్ ఈవీయంలను సరి చేయటంతో తిరిగి పోలింగ్ ప్రారంభమైంది. ఎండవేడిమిని దృష్టిలో ఉంచుకుని అన్ని గ్రామాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం లోపే ఓటు వేయడానికి ప్రజలు బారులు తీరారు. మధ్యాహ్నం లోపే 80 శాతం పోలింగ్ నమోదైంది. సాయంత్రం 5 తర్వాత తిరిగి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ధర్మారం(బి)లో మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరావు దంపతులు, రాంపూర్లో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి, బీజేపీ జిల్లా అధ్యక్షులు కులాచారి దినేష్‌కుమార్ అమృతాపూర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. డీసీసీబీ ప్రధాన కార్యదర్శి కె. నగేష్ రెడ్డి ముల్లంగి(బి) గ్రామంలో పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఇందల వాయి మండలంలో...

ఇందల్ వాయి మండలంలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. ధర్పల్లి మాజీ ఎంపీపీ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మడి గోపి గౌరారంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి లక్ష్మి ముదిరాజ్, నల్లవెల్లిలో తాజా మాజీ ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్ కుటుబం సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం పోలింగ్ సిబ్బంది ఈవీఎంలను తమకు కేటాయించిన వాహనాల్లో పోలీసు భద్రత నడుమ డిచ్‌పల్లి సీఎంసీ కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్‌లకు పోలీస్ బందోబస్తు మధ్య తరలించారు.



నవీపేట్ : బారులు తీరిన ఓటర్లు

నవీపేట్: మండలంలో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ 68.84శాతం నమోదైనట్లు ఎన్నికల అధికారి తహసిల్దార్ నారాయణ తెలిపారు. మండలంలోని 54 పోలింగ్ బూత్‌లలో సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగగా 68.84శాతం నమోదయింది. పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లు క్యూ లైన్ లో గంటల తరబడి నిలబడడంతో అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

ఓటరు స్లిప్పులు అందక అవస్థలు..

ముప్కాల్: మండలంలో మొత్తం ఓటర్ల సంఖ్య 15,768 మంది కాగా ఇందులో పురుష ఓటర్లు 7,270, మహిళ ఓటర్లు 8,498 మంది ఉన్నారు. మండల మొత్తంగా 12,302 మంది ఓటర్లు ఓటును వినియోగించుకున్నారు. ముప్కాల్ మండల కేంద్రంలో ఓటర్లు 5,200 పైచిలుకు ఓటర్లు ఉండగా 3,834 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఓటింగ్ శాతం 72.4శాతం నమోదైంది. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో 83శాతం, వేంపల్లిలో 88శాతం, నల్లూర్ 79శాతం, నాగంపేట్‌లో 73.8శాతం, రెంజర్లలో 82.6శాతం, వెంచిర్యాలలో 79శాతం శాతం ఓట్లు పోలైనట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. మండలం మొత్తంగా చూస్తే దాదాపు 77 శాతం ఓటింగ్ జరిగింది. ప్రజలు ఓటింగ్ లో ఆసక్తిగా పాల్గొన్నారు. ఎస్ఐ భాస్కరా చారి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మండల కేంద్రంలో పార్టీ నాయకులతో ఓటరు సరళిని అడిగితెలుసుకున్నారు. మరోవైపు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు..

భీంగల్: బాల్కొండ నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు 74.27 శాతం ఓట్లు నమోదు అయినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల వరకు ఓటర్లు బారులు తీరారు. మధ్యాహ్నం ఒకటి నుండి మూడు గంటల వరకు ఓటింగ్ మందకొడిగా సాగింది. తిరిగి మూడు నుండి ఓటింగ్ శాతం ఊపందుకుంది. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక గంట అదనంగా ఎన్నికల కమిషన్ కేటాయించడంతో పోలింగ్ ఆరు గంటల వరకు కొనసాగింది. భీంగల్ పట్టణ కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. భీంగల్ సీఐ శ్రీనివాస్ ఎస్సై హరిబాబు ఆధ్వర్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

మెండోర : ఈవియం మొరాయించడంతో సాయంత్రం 6 గంటలలోపు లైన్‌లో ఉన్నవారికి మాత్రమే ఓటు వేసే అవకాశం కల్పించారు. వేసవి కాలం కావడంతో వేడిమి అధికంగా ఉన్నందున సావెల్ పోలింగ్ స్టేషన్ లలో ఓటర్లకు ఇబ్బంది కలుగకుండా కూలర్ లను ఏర్పాటు చేశారు. వాతావరణం అనుకూలంగా ఉండటంతో ఓటింగ్ సాఫీగా కొనసాగింది.మండల వ్యాప్తంగా 20623 ఓటర్లు ఉండగా 16020 ఓట్లు నమోదు అయ్యి 77.68 శాతం ఓట్లు నమోదు అయింది.

కమ్మర్‌పల్లి: 14 గ్రామ పంచాయతీలలో ఉన్న 38 పోలింగ్ కేంద్రాల్లో కలిపి 74.84శాతం పోలింగ్ నమోదయ్యింది. మండలంలో మొత్తం 34346 మంది ఓటర్లు ఉండగా 25,703 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో 15080 మంది మహిళా ఓటర్లు, 10,623 మంది పురుషులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కమ్మర్ పల్లి, ఉప్లూర్ గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఆయా కేంద్రాలలో పోలింగ్ జరిగిన సరళిని ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు.

మాక్లూర్:మండలంలో పార్లమెంట్ ఎన్నికల్లో వృద్దులు, వికలాంగులు ఓటును వినియోగించడానికి వివిధ పార్టీలు ఆటోలను ఏర్పాటు చేశారు. యువత తమ ఓటును వినియోగించడానికి ఉత్సాహన్ని కనబర్చారు. ఆర్మూర్ నియోజక వర్గంలో 69.61 శాతం నమోదు అయింది.

మోర్తాడ్:మండలంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఓటర్లతో పోలింగ్ కేంద్రాలు కళకళలాడగా, మధ్యాహ్నం నుండి మందకొడిగా ఓటింగ్ కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఈవీఎం మొరాయింపులు లేకుండా ఓటింగ్ కొనసాగింది. అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో ఓటర్లు తమ ఓటు హక్కును సజావుగా కొనసాగించుకున్నారు.

రోడ్డు సమస్య పరిష్కరించడం లేదని ఓటింగ్ బహిష్కరణ

నాయకులు వచ్చి నచ్చజెప్పడంతో ఓటు వేసిన రామ్‌సాగర్ తండావాసులు



నవతెలంగాణ-డిచ్‌పల్లి

అది దట్టమైన అడవి ప్రాంతం అక్కడ చిన్న తండా ఆ తాండలో పార్లమెంట్ ఎన్నికలకు మధ్యాహ్నం రెండు గంటల వరకు తండావాసులు దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు విషయం తెలుసుకొని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రెండు గంటల పది నిమిషాలకు తాండవాసులు ఓటు వేయడానికి కేంద్రానికి చేరుకున్నారు. అంతకు ముందు దర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మడి గోపి ముదిరాజ్, మాజీ ఐడిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, ఎల్‌ఐసి గంగాధర్, డిసిసి డెలిగేట్ వెంకట్ రెడ్డి తదితరులు తండాకు చేరుకుని గిరిజనులతో సమావేశం అయ్యారు. ఏ సమస్య ఉన్న పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని ముందుగా ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. తమకు ఉన్న ఇబ్బందులను వారికి వివరించారు.

ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ ఇందల్‌వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రామ్ సాగర్ తండాలో 50 కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇక్కడ 110 ఓట్లు ఉన్నాయి. సిర్నాపల్లి నుండి రాంసాగర్ తండా నాలుగు కిలోమీటర్ల దూరంలో మధ్య అటవీ ప్రాంతంలో ఉంది. కొన్ని ఏళ్ల క్రితం తాండకు వీటి రోడ్డు మంజూరు కాగా ఒక కిలోమీటర్ మేర రోడ్డు వేసి పనులను ఆపివేసి ఏండ్లు గడుస్తున్నాయని, ఫారెస్ట్ క్లియరెన్స్ లేకపోవడంతో పనులను ఆపివేయించారు. ఎక్కిడికి వెళ్లాలన్నా నరకం అనుభవించామని, నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారుల చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాలేదని, గ్రామపంచాయతీ సైతం తమ తాండ ను పట్టించుకోక పోవడంతోనే ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని గిరిజనులు వాపోయారు. తాండలో నీటి ట్యాంకు, వీధి దీపాలు, సిసి రహదారులు వేయాలన్న అటవీ అధికారుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలని, లేకుంటే అటవీశాఖ అధికారులు ఆపేస్తారని అన్నారు. రాంసాగర్ తండా అడవికి మధ్యలో ఉండడంతో చిరుతపులులు, జంతువులు వచ్చి దాడి చేస్తాయనే భయంతో గడుపుతున్నామని వీధి దీపాలు లేక జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఇమ్మడి గోపి ముదిరాజ్ మునిపల్లి సాయి రెడ్డిలు ఈసారి కచ్చితంగా రహదారి నిర్మాణానికి ఇందిరమ్మ గృహాలు నిర్మించి ఇవ్వడానికి ప్రత్యేకంగా కృషి చేస్తామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు ఓటేందుకు ముందుకు వచ్చారు.

పోలీస్ బందోబస్తును పరిశీలించిన ఏసీపీ



నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలో పలు సమస్యాత్మక ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీసుల విధి నిర్వహణను బోధన్ ఏసీపీ శ్రీనివాస్ సోమవారం పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూశారు. ఏవైనా ఘర్షణ జరిగే అవకాశం ఉంటే అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా ఓటింగ్ సరళి ప్రశాంతంగా జరిగేలా పోలీసులు చూడాలన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-గాంధారి

పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా గాంధారి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అలాగే పోలింగ్ సరళిని నాయకులు స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ.. రెండు నెలల పాటు నా గెలుపు కోసం కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంతంగా పోలింగ్

- ఉదయం నుంచే బారులు తీరిన ఓటర్లు

నవతెలంగాణ-విలేకరుల బృందం

లింగంపేట్ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ బూతుల వద్దకు ఓటు వేసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మండలంలోని పర్మళ్ళ 187, 188 పోలింగ్ బూత్‌లలో పెద్ద ఎత్తున ఓటర్లు బారుల తీరారు. మండలంలోని 42 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

రామారెడ్డి : మండలంలో పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. ఎంపీపీ దశరథ్ రెడ్డి, జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి పోసానిపేటలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. రామారెడ్డితో పాటు పలు పోలింగ్ కేంద్రాలను ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు పరిశీలించారు. మద్దికుంటలో కాంగ్రెస్, బిజెపి నాయకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకోగా, పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు. స్కూల్ తండాలో ఈవీఎం మొరాయించగా, నిపుణుల సహకారంతో 15 నిమిషాల్లో సరిచేశారు. పోసానిపేటలో, గిద్దలో ఈవీఎం ప్యాడ్‌పై ఇంకు పడటంతో అధికారులు ఇంకును తొలగించారు. పోసానిపేటలో ఎస్సీ కాలనీలో అభివృద్ధి లేదని, అధికార పార్టీ నాయకుడు ఎస్సీల ఓట్లు అవసరం లేదని అనడంతో ఓట్లు వేయకుండా భైఠాయించారు. షబ్బీర్ అలీ ఫోన్‌లో మాట్లాడటంతో శాంతించినట్లు కాంగ్రెస్లో ఓ వర్గము ఆరోపిస్తోంది. కాంగ్రెస్‌లో మరో వర్గం ఇలాంటి పుకార్లను సృష్టిస్తుందని, అలాంటి వ్యాఖ్యలు చేయలేదని, రుజువు చేస్తే శిక్షకు సిద్ధమని అనటంతో ఓటు వేయడానికి సిద్ధమయ్యారని మరో వర్గం ఆరోపిస్తుంది.



ఓటు వేయదానికి వెళ్తున్న వృద్ధుడు

దోమకొండ : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ముత్యంపేట్ గ్రామంలో ఉదయం నుంచి ఓటు వేసేందుకు గానూ ఓటర్లు బారులు తీరగా.. దోమకొండ, సంగమేశ్వర్, చింతమాన్‌పల్లి, లింగంపల్లి, గొట్టిముకుల, అంబారిపేట గ్రామాల్లో ఉదయం నుంచి ఓటర్లు ఓటు వేసేందుకు బారులు తీరారు. ఎన్నికల సిబ్బంది వృద్ధులు, వికలాంగులు ఓటు వేసేందుకు వీలుచైర్‌లపై తీసుకెళ్లి ఓటు వేయించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుం డా ఎస్ఐ గణేష్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. దోమకొండ మండల కేంద్రంలో జెడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్, ఎంపీపీ శారదా ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామాల లోని ఓటింగ్ సరళిని తెలుసుకునేం దుకు పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంత రెడ్డి, నర్సారెడ్డి, జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్ పరిశీలించారు.



దోమకొండ: ముత్యంపేట్‌లో ఓటు వేసిన కాంగ్రెస్ నాయకులు

రెంజల్ : మండలంలో ఉదయం ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ప్రారంభం కావడంలో మహిళలు అత్యధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరారు. మండలంలో 11 గ్రామ పంచాయతీల పరిధిలో 29,358 మంది ఓటర్లు ఉండగా 15,292 మంది మహిళలు, 14,065 మంది పురుషులు ఓటు హక్కును వేయాల్సి ఉండగా మధ్యాహ్నం ఒంటిగంట వరకు సుమారుగా 41 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బలగాలు బందోబస్తు నిర్వహించారు. అడిషనల్ సీపీ నీలా గ్రామాన్ని సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. అయితే మండల వ్యాప్తంగా 81.14శాతం పోలింగ్ నమోదైంది.



కోటగిరి: ఓటు వేసిన యువకుడు

కోటగిరి : మండలంలో 24 పోలింగ్ కేంద్రాలలో ఉదయం నుంచి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధికారులు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ ఘటన జరగకుండా మండలంలో ప్రశాంతంగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.



లింగంపేట్: ఓటు వేయదానికి క్యూలో నిలబడిని ఓటర్లు



రామారెడ్డిలో...



కోటగిరిలో...

రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశాం

- జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు



రైస్ మిల్లులను పరిశీలిస్తున్న అధికారి మల్లికార్జున్ బాబు

నవతెలంగాణ-కామారెడ్డి

గత యాసంగితో పోలిస్తే ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు అన్నారు. సోమవారం టేక్రియాల్‌లో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రాన్ని, గాంధారి, సదాశివనగర్ మండలాలలోని రైస్ మిల్లులను పౌర సరఫరాల జిల్లా మేనేజర్ నిత్యానందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో ఇప్పటి వరకు 41,309 మంది రైతుల నుంచి 518 కోట్ల విలువ గల 2లక్షల 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. అకాల వర్షాలతో తల్లడిల్లుతున్న రైతులను ఇబ్బందులకు గురిచేయకుండా కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని, మిల్లర్లు కూడా ధాన్యాన్ని త్వరత్వరగా దించుకొని ట్రక్‌షీట్ జారీచేయాలని ఆదేశించారు. కేంద్రంలో తూకం వేసి ఉంచిన ధాన్యం బస్తాలను వెంటనే మిల్లలకు తరలించాలన్నారు. ధాన్యపు కుప్పలపై టార్పాలిన్లు కప్పి ఉంచడంపై నిర్వాహకులను ప్రశంసిస్తూ, వాతావరణ పరిస్థితులను బట్టి అప్రమత్తంగా ఉంటే ధాన్యం తడవకుండా కాపాడవచ్చని, రైతులు కూడా ఆందోళనకు గురికారని అన్నారు. అనంతరం గాంధారి మండలం జువ్వాడిలోని ఓం శివ ఆగ్రో ఇండస్ట్రీస్ బాయిల్డ్ రైస్‌మిల్లును, సదాశివనగర్ మండలంలోని భూంపల్లిలో గల లక్ష్మి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్‌మిల్‌ను సందర్శించారు. రెండు లారీలలో ధాన్యం అన్‌లోడ్ అవుతుండగా మరో 10 లారీలు వేచి ఉండడాన్ని గమనించి హమాలీలను అధిక సంఖ్యలో పెట్టుకొని త్వరగా అన్‌లోడ్ చేసుకొని, ట్రక్ షీట్ జారీచేయాలని ఆదేశించారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున లారీలు వచ్చిన వెంటనే అన్‌లోడ్ చేసుకొని లారీలను కొనుగోలు కేంద్రాలకు తిప్పి పంపితే వెంటనే లోడింగ్ చేయడానికి అవకాశముంటుందని అన్నారు.

పడుకున్న చోటు నుంచే మృత్యుఒడికి..

- విషపురుగు కరిచి మృతిచెందిన వృద్ధురాలు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



మృతి చెందిన వృద్ధురాలు

పడుకున్న చోటు నుంచే మృత్యుఒడికి చేరిందో వృద్ధురాలు. ఈ ఘటన మండలంలోని కన్నారెడ్డి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన దీవెన (64) అనే వృద్ధురాలు ప్రతిరోజు లాగే తన నివాసపు గుడిసెలో ఆదివారం రాత్రి భోజనం చేసిన అనంతరం పడుకుంది. రాత్రి రెండు గంటల సమయంలో చేతి మంట రావడంతో తన కొడుకుకి మంట వస్తుందని తెలపడంతో కొడుకు యేసు చేతిని పరిశీలించాడు. దాంతో చేతికి గాయం కనిపించడంతో విషపురుగు కరిచిందనే అనుమానంతో ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తరలించే ప్రయత్నంలోనే దీవెన మృతిచెందింది. కొడుకు ఏసు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీటీసీ దంపతులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని పోచారం, జైతాపూర్, ధర్మారం ఉమ్మడి గ్రామాల ఎంపీటీసీ సభ్యురాలు బద్దోళ్ల పద్మా ముత్తన్న దంపతులు పోచారం గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును సోమవారం వినియోగించుకున్నారు.

ఎడపల్లి మండలంలోని మంగళ్‌పాడ్ ఎంపిటిసి సభ్యురాలు ఆరుగుల వనజ నాగరాజు దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్న అక్కాచెల్లెల్లు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజివాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలలో తమ ఓటు హక్కును అక్కాచెల్లెండ్లు ఉత్సాహంగా వేసినట్టు తెలిపారు. అక్క ఎర్రవాటి గౌతమి ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఎం.డి డాక్టర్ అనస్థలిస్ చదువుతున్నట్లు తెలిపారు. గనూష సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నట్లు వివరించారు. హిందు ఎం.బి.ఏ చదువుతున్నట్లు తెలిపారు. ముగ్గురు అక్కాచెల్లెండ్లు కలిసి ఓట్లు వేయడం ఎంతో అనందం కలిగిందని తెలిపారు.



యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

విద్యుత్ అంతరాయాన్ని పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేసి ఎన్నికల రోజున ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా విద్యుత్ అందించడం జరిగిందని నిజామాబాద్ ఎస్ఈ ఆర్.రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ పరిధిలోని నిజామాబాద్ సర్కిల్ పరిధిలో ఆదివారం రాత్రి కురిసిన ఆకాల వర్షాల వల్ల కొన్ని ఫీడర్లు యందు సాంకేతిక సమస్య ఉత్పన్నం అయినా సోమవారం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలకు ఎటువంటి విద్యుత్తు అంతరాయం లేకుండా విద్యుత్ పున్నరుద్ధరణ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని నిజామాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ తెలిపారు. రాత్రి కురిసిన వర్షాలకు వేగవంతంగా పున్నరుద్ధరణ పనులు చెప్పటి ఎక్కడ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించగలిగామని, ఆదివారం రాత్రి ప్రతి ఒక్కొక ఉద్యోగి విధుల్లో ఉంటూ ఆహర్నిశలు కష్టపడి విద్యుత్ సరఫరా అందించడానికి కృషి చేసారని, వారికి అభినందనలు తెలిపారు.

టిఎస్ఎన్పిడిసిఎల్ వరంగల్ సర్కిల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్వయంగా కార్పొరేట్ కార్యాలయం నుండి లోడ్, విద్యుత్ సరఫరా మానిటరింగ్ చేస్తూ ప్రతి ఒక్క సర్కిల్ ఎస్ఈ, డీఈలతో మాట్లాడి అనుక్షణం వారికి సలహాలు, సూచనలను చేస్తూ వారిలో ఆత్మస్థైర్యం నింపుతూ, నేటి సార్వత్రిక ఎన్నికలకు ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ పున్నరుద్ధరణకు దోహదపడిందని అన్నారు. సీఎండీ స్వయంగా రాయపర్తి, వర్ధన్నపేట సబ్ స్టేషన్లకు వెళ్లి అక్కడ విద్యుత్ సరఫరాను పర్యవేక్షించి, విద్యుత్ అంతరాయాలు జరగకుండా పలు సూచనలు చేశారు. తదనంతరం 132/33కెవి పెద్దనాగారం, 132/33 కెవి ఘనపూర్ సబ్ స్టేషన్లకు వెళ్లి లోడ్, విద్యుత్ సరఫరా మానిటరింగ్ స్థితిగతులను తెలుసుకొని అక్కడ ఉన్న సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

అనుక్షణం వినియోగదారులకు అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా అందించడానికి సమాలోచనలు చేస్తూ, ఇంజనీర్లకు ఎప్పటికప్పుడు అలెర్ట్ గా ఉండేటట్లు సూచనలు అందిస్తూ, స్వీయ పర్యవేక్షణలో ఎంతటి విపత్తులైన తట్టుకొనేటట్టు తర్ఫీదు ఇస్తూ వినియోగదారులసేవే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కంకణ బద్దులై ఆహర్నిశలు పనిచేస్తున్నారని వివరించారు. ప్రతి సర్కిల్ పరిధిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24గంటలు పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. విద్యుత్ సంబంధిత సమస్యలకు, ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 0028కు లేదా 1912 కు ఫోన్ చేయలని అన్నారు..

బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు ఖాయం

- బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా బేగం



మాట్లాడుతున్న అయేషా ఫాతిమా బేగం

నవతెలంగాణ-ఎడపల్లి

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు ఖాయమని బోధన్ తాజా మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా బేగం ధీమా వ్యక్తం చేశారు. సోమవారం లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఆమె ఎడపల్లి మండలంలో పర్యటించారు. బీఆర్ఎస్ నాయకులతో, కార్యకర్తలతో ఆమె మాట్లాడి పోలింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలిస్తే కేంద్రం నుంచి నిధులు రప్పించేందుకు కృషి చేస్తారని ఆమె అన్నారు. ఆమె వెంట బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

జహీరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీదే గెలుపు

- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్/ సదాశివనగర్

జహీరాబాద్ ఎంపీ స్థానం కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు స్పష్టం చేశారు. సోమవారం నాగిరెడ్డిపేట్ మండలంలో కొనసాగుతున్న పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ.. జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గ చూపుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని ఆయన అన్నారు. ఎంపీ అభ్యర్థికి ఎల్లారెడ్డి నియోజకవర్గంలో భారీ మెజారిటీ ఇవ్వబోతున్నట్లు ఆయన అన్నారు. నాగిరెడ్డిపేట్ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తున్నందుకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ బోయిన విటల్, కోఆప్షన్ సభ్యుడు షాహిద్ పాషా, ఇమామ్, ఫారూఖ్ సాబ్, కొరపతి శేఖర్, మంత్రి ఆంజనేయులు తదితరులున్నారు.



నాగిరెడ్డిపేట్: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



సదాశివనగర్‌లో...

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే..

నాగిరెడ్డిపేట్ మండలంలో కొనసాగుతున్న లోక్‌సభ ఎన్నికల సరళిని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎర్రారం, మాసంపల్లి, తాండూర్, చీనూర్, వదలపర్తి గ్రామాలలో కొనసాగుతున్న పోలింగ్ సెంటర్ల వద్దకు చేరుకొని పోలింగ్ సరళిని పరిశీలించారు. గ్రామాలలో పోలింగ్ శాతం ఏ విధంగా ఉందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను అడిగి తెలుసుకున్నారు. నాగిరెడ్డిపేట్ మండలంలో మంచి మెజార్టీ వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, తాండూర్ సింగిల్ విండో చైర్మన్ గంగారెడ్డితోపాటు కాంగ్రెస్ నాయకులు మురళిగౌడ్, పర్వత్రావు, కిష్టయ్య, నారాయణరెడ్డి, సాయి, మాజీ సర్పంచ్ బాయిని విఠల్, కోఆప్షన్ సభ్యులు షాహిద్ పాషా, శేఖర్ సుధాకర్ తదితరులున్నారు.

సదాశివనగర్ : మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పరిశీలించారు. కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతూ.. పోలింగ్ ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జూకంటి సంగారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య, వైస్ ఎంపిపి గాదారి శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లారెడ్డి యూత్ అధ్యక్షుడు బొంబోతుల సంపత్‌గౌడ్, సిందం రాజయ్య, వడ్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లిలో ప్రశాంతంగా ఎన్నికలు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలో లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం వరకు కొనసాగింది. ఎన్నికల అధికారులు ఓటర్లకు సహకరించారు. వికలాంగులను వీల్ చక్రాలపై పోలింగ్ కేంద్రానికి తీసుకొచ్చారు. మండలంలోని 36 పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలీస్ సిబ్బందికి సలహాలు, సూచనలు అందజేశారు.